# మాలలు ఎదగాలి

**ఆత్మీయ సమ్మేళనంలో ప్రముఖుల ఆకాంక్ష, డా.దయానంద్ , పిల్లి సురేష్, న్యాయవాది పల్లా రాజశేఖర్ విరాళం ప్రకటన**





**సత్తుపల్లి, కెరటం న్యూస్**

మాలలు అన్నిరంగాల్లోనూ ఎదగాలని మాల సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు ఆకాంక్షించారు. ఆదివారం సత్తుపల్లి పట్టణంలో "మాలల ఆత్మీయ కలయిక" కార్యక్రమం విజయ వంతంగా జరిగింది. వివిధ ప్రాంతాలకు చెందిన మాల సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టులు, రాజకీయ ప్రముఖులు, ప్రయివేటు, ప్రభుత్వ రంగాలకు చెందిన వారు అనేక మంది ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్ సహా పలువురు ముఖ్యులు మాట్లాడుతూ ఎంతో చైతన్యవంతమైన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాలలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలనీ, అందుకోసం ఒకరికొకరం సాయపడదామని అన్నారు. ముఖ్యంగా కష్టాల్లో ఒకరికొకరం తోడుగా నిలుద్దామని అన్నారు. రాజకీయంగా మాలలకు దక్కాల్సిన హక్కులను సాధించేందుకు కలిసి ఉద్యమిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన వారికి జ్ఞాపికలు అందజేశారు. ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ మాల కుటుంబ సభ్యులు అందరు కలిసి మెలిసి ఉండాలన్నారు. మాల కుటుంబాల్లో ఉన్నతమైన స్థానాల్లో వున్న వారు తప్పకుండా మాల పేద కుటుంబాల్లో వున్న చిన్నారుల చదువు ఆరోగ్యం నిమిత్తం సహాయం చెయ్యాలి అని కోరుతూ, తన కుటుంబం తరుపున రూ.50వేలు, ఉపాధ్యాయుడు పిల్లి సురేష్ రూ.50వేలు, ప్రముఖ న్యాయవాది పల్లా రాజశేఖర్ రూ.25వేలు ప్రకటించారు. కాగా మాలమహానాడు సత్తుపల్లి పట్టణంలోని కొత్తూరు ఉమ తోటలో జరిగిన మాలల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో పలువురు ప్రసంగించారు. సత్తుపల్లి మాల మహానాడు సీనియర్ సిటిజన్ పిల్లి సర్వేశ్వరరావు మాట్లాడుతూ 1984లో మొదలుపెట్టిన మాల మహానాడు కార్యక్రమం నేటికీ తెలుగు రాష్ట్రాలలో కొనసాగటం చాలా ఆనందకరంగా ఉందని అన్నారు. మాల మహానాడు ఉద్యమాన్ని రాష్ట్రస్థాయికి తీసుకెళ్లి పీవీరావు తో కలిసి నడిచామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మాట్టా దయానంద్, పీసీసీ అధికార ప్రతినిధి కోటూరు మానవతారాయ్, సీహెచ్ కనకయ్య, జంగం లక్ష్మణ్, మాల మహానాడు నాయకులు గుంతేటి వీరభద్రం, మత్తమాల ప్రసాద్, కవులు, రచయితలు, జర్నలిస్టులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ పేద మాల విద్యార్థులకు ఆర్థికంగాను, విద్య రంగంలోనూ తమ వంతు తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఆకునూరు మురళి ఐఏఎస్, జి.వివేక్, వెంకటస్వామి తదితర ప్రముఖులు వీడియో కాల్ లో మాలలకు అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐజేయూ డివిజన్ నాయకులు బి.వి.రామారావు, పిల్లి సురేష్, పీఆర్టీయూ రాష నాయకులు పిల్లి మల్లికార్జున్, రామకృష్ణ, చిరంజీవి, గుర విజయ్, రాము, ఆనంద్, చందు, కామేశ్వరరావు, లాయర్ సుదర్శన్, ఏషియా, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలను
# ప్రభుత్వం పరిష్కరిస్తుంది

**ఖమ్మం బ్యూరో (కెరటం న్యూస్)**



రాష్ట్రంలో ఉన్నటువంటి జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరి స్తుందని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. సోమవారం అల్లం నారాయణ ఖమ్మం విచ్చేసిన సందర్భంగా టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సారధ్యంలో జర్నలిస్టులు అల్లం నారాయణను కలిసి శాలువాలు బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ జర్నలిస్టులతో ముచ్చటిస్తూ... జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన ఇండ్ల స్థలాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగానే ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని, అదేవిధంగా జిల్లాల వారీగా ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా అడుగులు వేస్తుందన్నారు. దళితబందును రాష్ట్ర వ్యాప్తంగా దళిత జర్నలిస్టులకు వర్తింప చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో అమల్లోకొచ్చాయని తెలిపారు. మిగిలిన చోట్ల కూడా వర్తింప చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, బస్ పాస్, రైల్వే పాస్ లతోపాటు జిల్లాలో ఉన్న జర్నలిస్టుల సమస్యలను అల్లం నారాయణ దృష్టికి యూనియన్ నాయకులు తీసుకువెళ్లారు. జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న డీపీఆర్ గౌస్ పాషాను అల్లం నారాయణ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు వెన్నెబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్, చిర్రా రవి, రామకృష్ణ, ప్రశాంత్ రెడ్డి, విజేత, గుద్దేటి రమేష్ బాబు, మందటి వెంకటరమణ, శెట్టి రజినీకాంత్, పిన్నెల్లి శ్రీనివాసరావు, కొరకొప్పుల రాంబాబు, అమరవరపు కోటేశ్వరావు, టిఎస్ చక్రవర్తి, కెవి, రాజేంద్రప్రసాద్, ముత్యాల కోటేశ్వరావు, జగదీష్ గోపి, సంతోష్, పిన్ని సత్యనారాయణ, ఉత్కంఠం శ్రీనివాస్, సికె న్యూస్ ఉపేందర్, సాయి, జీవన్ రెడ్డి, పురుషోత్తం, నల్లమోతు శ్రీనివాస్, శ్రీనివాస్ తో పాటు అల్లం నారాయణను కలిసిన వారిలో డిపిఆర్ఓ గౌస్ పాషా, ఏపీఆర్ఓ వల్లోజి శ్రీనివాస్, ఆంధ్రజ్యోతి బ్యూరో వెంకట్రావు తదితరులు ఉన్నారు.

## మెండెం ఇసాక్ మృతికి
## మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ నివాళి

**వైరా, కెరటం న్యూస్**

వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మెండెం ఇషాక్ బాబు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ ఇషాక్ బాబు చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఇషాక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.మదన్ లాల్ వెంట మెండెం క్రిష్ణారాజు,దొంతేబోయన శ్రీనివాస్ రావు,,పారుపల్లి నాగం,కొత్త వెంకటేశ్వరరావు,గుజ్జర్లపుడి దేవ రాజు,మదర్ ,అప్పాం సురేష్ తదితరులు ఉన్నారు.

### అనుమోలు బ్రహ్మంకు మదన్‌లాల్ నివాళులు

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో అనుమోలు బ్రహ్మం మరణించిన వార్త తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ బ్రాహ్మణపల్లి వెళ్ళి అనుమోలు బ్రహ్మం భౌతిక ఖాయం వద్ద పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం బ్రహ్మం కుమారులు అనుమేలు రాము, అనుమోలు సైదులు ను మదన్ లాల్ పరామర్శించారు.నివాళి అర్పించిన వారిలో మేదర మేట్ల శ్రీనివాస్ రావు,మాదినేని ప్రసాద్,కొత్త వెంకటేశ్వరరావు,యంద్రతి గోపాలరావు,మొల దుర్గా ప్రసాద్,దొంతేబోయన చింతయ్య, కొమ్ము సైదులు తదితరులు ఉన్నారు.

